## దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

### మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**బిజినేపల్లి,జనవరి 18 ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో ఈనెల 22న నిర్వహించబోయే దళిత గిరిజన ఆత్మగౌరవ సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలను, దౌర్జన్యాన్ని ప్రజలకు తెలియపరచడం ప్రతిపక్ష పార్టీగా మన బాధ్యతను కార్యకర్తలకు సూచించారు. ఇష్టారాజ్యంగా ప్రజా సొమ్మును దోచుకుంటున్న అధికార పార్టీ నాయకులను ప్రజా కోర్టులో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో డా. నాగం శశిధర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అర్థం రవి, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు, నాగర్‌కర్నూల్ జిల్లా యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, బిజినేపల్లి గ్రామ డిప్యూటి సర్పంచ్ రాములు, అహ్మద్, ఈశ్వర్, వేణు, సత్యం, భీముడు తదితరులు పాల్గొన్నారు.



సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి నాగం

## రోడ్ల వైండింగ్, డ్రైనేజీల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ వల్లూరు క్రాంతి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 18 ప్రభాతవార్త :** జిల్లా మున్సిపాలిటీల పరిధిలో నిర్మించే సిసి రోడ్ల వైండింగ్ డ్రైనేజీల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో టిఎస్ ఎంఐడిసి, ఎస్‌డిఎఫ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గద్వాల, వడ్డేపల్లి, అయిజ, అలంపూర్ మున్సిపాలిటీల పరిధిలో జరిగే సిసి రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామాలు, సబ్ సెంటర్ల నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులన్ని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆడిటోరియం, కమ్యూనిటీ హాల్స్, కూరగాయల మార్కెట్, బాలభవన్, ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసే మూడు జంక్షన్లలో రోడ్ల డివైడర్లకు పెయింటింగ్ వేయించి డివైడర్ మధ్యలో మట్టివేసి పెద్ద మొక్కలు నాటాలన్నారు. గద్వాల పట్టణంలోని బస్టాండ్, మార్కెట్ యార్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గద్వాల, అయిజ, వడ్డేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీల పరిధిలో సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీల పనులు, ప్లాంటేషన్, మీడియన్ పనులు మొదలు పెట్టిన వాటిని పూర్తి చేయాలని, అయిజలో 30 పడకల ఆసుపత్రి, అలంపూర్‌లో 100 పడకల ఆసుపత్రి పనులపై సమీక్షించారు. ఫ్లోరింగ్, ఫర్నీచర్, బెడ్స్, టాయిలెట్స్ పనులన్ని మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. గద్వాల పరిధిలోని మిషన్ భగీరథ వాటర్ పైప్‌లైన్లు ఎన్ని కనెక్షన్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఇ రాఘవ, జయపాల్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ విజయభాస్కర్‌రెడ్డి, గోపాల్, రహీం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



**బీజేపీ పాలమూరుపై ఫోకస్ చేసిందా..? ఇక్కడి నుంచే పోటీ చేసి పాలమూరులో పాగా వేసేందుకు ప్రణాళికలు రూపొందించారా..? క్యాడర్‌ను పెంచేందుకు, రాష్ట్రంలో గ్రాఫ్ పెంచేందుకు అడుగులు పడుతున్నాయా..? జిల్లాలో తమ మార్క్ పాలన చూపించేందుకు సమాయత్తం అవుతున్నారా..? అధికార పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ రంగంలోకి దిగేందుకు స్కెచ్ వేస్తున్నారా..? అంటే అవుననే అంటున్నాయి వరుస సీక్రెట్ సర్వేలు. తెలంగాణపై ఫోకస్ చేసిన బీజేపీ పాలమూరు నుంచే సమర శంఖం పూరించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. తమ ప్రత్యేకతను చాటుకునేందుకు పార్టీ అగ్ర నేతలతో పోటీ చేయించేందుకు సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తున్నది. మొదటి నుంచి కూడా పట్టు ఉన్న పాలమూరులో తమ సత్తా చాటేందుకు త్వరలోనే జిల్లా,మండల స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు.**

## పాలమూరుపై... ఫోకస్..!

- పార్లమెంట్ స్థానానికి బీజేపీ అగ్రనేతల పోటీ
- మొన్న మోడీ.. నేడు అమిత్ షా..?
- సర్వేలు నిర్వహిస్తున్న బృందాలు
- సీక్రెట్ సర్వేలపైనే సర్వత్రా చర్చ
- పోటీ చేస్తే రికార్డు స్థాయిలో మెజారిటీ వస్తుందని ధీమా
- అవుననే అంటున్న బీజేపీ శ్రేణులు
- త్వరలో జిల్లా, మండల స్థాయి సమావేశాలు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి18,ప్రభాతవార్త:** పాలమూరులో రాజకీయం వేడెక్కుతున్నది. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే పార్టీ బలంగా పాలమూరు నుంచే ఎన్నికల శంఖారావం పూరించేందుకు సిద్ధమవుతున్నట్లు వరుస నిర్ణయాలు, సర్వేల ద్వారా తెలుస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగరలోని 14స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగాఉన్నా కొన్ని నియోజకవర్గాల్లో క్యాడర్ బలంగా లేదని గ్రహించిన అధిష్టానం ఈ మేరకు జిల్లాలు, మండలాల్లో సమావేశాలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇటీవలే బూత్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి క్యాడర్‌ను అలర్ట్ చేసింది.

**దక్షిణ తెలంగాణ వివక్షను చూపుతూ..**

ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం, దక్షిణ తెలంగాణపై వివక్షను చూపుతూ పాలమూరులో ప్రచారానికి దిగేలా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ప్రధానులుగా ఉన్న ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు, సుష్మాస్వరాజ్ లాంగి దిగ్గజాలు దక్షిణ భారతదేశం నుంచి పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణలో అధికారంలోకి రావాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని అధిష్టానం నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణలో పాలమూరుకు ప్రత్యేక స్థానం ఉన్న నేపథ్యంలో, ఇక్కడ పార్టీ కూడా బలంగా ఉండడంతో అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ రంగంలోకి దిగేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నీళ్ల, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం నేడు ఆయా రంగాల్లో వైఫల్యాలను ఎండగట్టనున్నారు. మూడేండ్లలోనే పూర్తి చేస్తామని చెప్పి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయకపోవడం, నిరుద్యోగంలాంటి వ్యతిరేఖతను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు మొదలుపెట్టనున్నారు. ఈ నెలలో జరుగనున్న రాష్ట్ర స్థాయి సమావేశం అనంతరం జిల్లా, మండల స్థాయి సమావేశాలు వరుసగా నిర్వహించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా అడుగులు వేయనున్నారు.

**పాలమూరులో బీజేపీ ప్రస్థానం...**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కొంతకాలంగా పార్టీకి పట్టు ఉన్నది. పార్టీ శ్రేణులు కూడా నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేస్తూ ప్రజల్లో ఉంటే ప్రయత్నం చేస్తున్నారు. వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో 1999-2004లో జితేందర్‌రెడ్డి బీజేపీ నుంచే గెలిచారు. 2012లో మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో బీజేపీ నుంచి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. మళ్లీ మహబూబ్‌నగర్ ఎంపీ స్థానానికి జితేందర్‌రెడ్డి, డీకే అరుణలాంటి నేతలు పోటీ చేయనున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇదిలా ఉండగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పాలమూరు నుంచి బీజేపీ అగ్రస్థాయి నేతలు పోటీ చేస్తున్నట్లు వస్తున్న సమాచారంపై పార్టీ శ్రేణులు స్పందించారు. మోడీ, అమిత్‌షా లాంటి దిగ్గజాలు పోటీ చేయడం తమ అదృష్టమని బంపర్ మెజార్టీతో గెలిపించుకుంటామని చెబుతున్నారు.

**తెలంగాణను పటిష్టం చేసేందుకు..**



**తెలంగాణను, పాలమూరును పటిష్టం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి మోడీ, అమిత్‌షాగాని పోటీ చేసినా చాలా సులభంగా భారీ మెజార్టీతో గెలుస్తాం. సర్వేలు కూడా మాకు అనుకూలంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ఆగడాలకు అంతులేకుండా పోతున్నది. ఇంతటి అవినీతి ప్రభుత్వాన్ని అణచాలంటే బీజేపీతో సాధ్యం. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణను అప్పుపాలు చేశాడు కేసీఆర్. ధరణితో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్టుల్లో అవినీతికి అడ్డేలేదు. విత్తనాలు, ఎరువుల ధరలు పెంచి రైతుబంధు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతూ అధికారంలోకి వచ్చారు. ఇక్కడి పథకాలు దేశం మొత్తం అమలు చేస్తే దేశమే అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. ప్రజలు గమనించి నిర్ణయం తీసుకోవాలి.**

*వీరబ్రహ్మచారి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు*

### దర్యాప్తులో ఉన్న కేసులలో సమగ్ర విచారణ చేపట్టి

## చట్టపరంగా నేరస్తులకు శిక్ష పడేవిధంగా కృషి చేయాలి...

### సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకుని ప్రజలు మెరుగైన సేవలందించాలి : జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్

**గద్వాల టౌన్,జనవరి 18 ప్రభాతవార్త :** నేరాలను నియంత్రించేందుకు సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్షపడి బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని గద్వాల జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించేలా కృషి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులందరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అందుకుగాను ప్రతి ఎహెచ్‌ఓ తమ పరిధిలోని గ్రేవ్ కేసుకు సంబంధించి బాధితులను, సాక్షులను కలిసి పరిస్థితులు తెలుసుకోవాలని, వారికి కావాల్సిన సపోర్టు అందించాలని అన్నారు. ఆయా కేసుల్లో ట్రయల్ రోజు తప్పకుండా ఎస్‌హెచ్‌ఓ,10 కోర్టును సందర్శించి సాక్షులను బ్రీఫింగ్ చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వారా తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. పోక్సో కేసులలో సమగ్ర విచారణ చేపట్టి సరైన సాక్ష్యాధారాలను కోర్టు వారికి సమర్పించి నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలని కోరారు. వాహనదారులకు నిత్యం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్టులను ధరిస్తూ ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలు పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా వర్టికల్ పర్ఫామెన్స్‌ను పరిశీలించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఓపెన్ ఏరియాలో మద్యం సేవించే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఎవరైనా సైబర్ నేరాల బారినపడి నగదును కోల్పోతే వెంటనే ఫిర్యాదు చేసేలా జిల్లా ప్రజలందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిష్కరించి రిపోర్టును సెంట్రల్ కంప్లైంట్ సెల్‌కు పంపాలని అన్నారు. నేరాలు జరిగే ప్రదేశాలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రదేశాలు హాట్‌స్పాట్‌గా గుర్తించి పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. డయల్ 100 కాల్స్‌ను నిర్ణీత సమయంలో సంఘటన స్థలానికి పోలీస్ సేవలు అందించాలని అన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్స్, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘాఉంచి వారి కదలికలను గమనించాలని తెలిపారు. చోరీ కేసులో నిందితులను కనిపెట్టి, చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు కృషి చేయాలని కోరారు. కమ్యూనిటి పోలీస్‌లో భాగంగా పట్టణాలలో, గ్రామాలలో సిసి కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సిసి కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. నెలలో రెండుసార్లు కమ్యూనిటీ కనెక్టివిటి ప్రోగ్రామ్స్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశం జిల్లా డీఎస్పీ ఎన్‌సిహెచ్ రంగస్వామి, గద్వాల సిఐ చంద్రశేఖర్, అలంపూర్ సిఐ సూర్యనాయక్, శాంతినగర్ సిఐ శివశంకర్, ఎస్బీ, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్‌లు శివకుమార్, శ్రీనివాస్, ఐటి కోర్ టీం, డిసిఆర్‌బి స్టాఫ్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా ఎస్పీ

### ఆపరేషన్ స్మైల్ 9 నిర్వహణ వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎస్పీ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 18 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ 9 బృందంతో కలిసి నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ 9 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. నారాయణపేట జిల్లాలో ఇప్పటివరకు 94 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. వీరిలో 15 మంది బాలికలు, 79 మంది బాలురను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మైనర్ బాలలను ఎవరైనా బడి మానిపించి వెట్టిచాకిరి చేయించిన, పిల్లల సంరక్షణ సంస్థలలో శారీరక దండన, పిల్లలకు మత్తు పదార్థాలు లేక ఉత్పత్తులను ఇవ్వడం, మిలిటెంట్ గ్రూపుల ద్వారా పిల్లలను ఉపయోగించడం, వికలాంగుల పిల్లలపై నేరాలు, పిల్లల కిడ్నాప్, అపహరణ, చట్ట విరుద్ధమైన దత్తత, పిల్లలను శారీరకంగా మానసికంగా హింసించడం చేస్తే అది నేరంగా పరిగణించబడుతుందని అందుకు కారకులైన వారిపై కఠినంగా శిక్షించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. 18 సంవత్సరాలలో పు పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్న వ్యవసాయ పనుల్లో ఉన్న గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాపులలో,మెకానిక్ షాపులలో, హోటళ్లలో కార్మికులుగా పని చేస్తున్న, పిల్లలు రోడ్డుపై బిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్‌లో, మరే ఇతర ప్రదేశాలలో ఉన్న తప్పిపోయిన, వదిలివేయబడిన, పిల్లలు బాల కార్మికులుగా పని చేస్తున్న పిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పిల్లలను తమ పనులకు ఉపయోగించకుండా వారి బంగారు భవిష్యత్ కొరకు బడికి పంపాలని, తల్లిదండ్రులు అయినా సరే తమ పిల్లలను బడి మాన్పించి పనులకు ఉపయోగిస్తే అది నేరంగా పరిగణించబడుతుందని వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ 9 బృందం, వివిధ డిపార్టుమెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు ఊహించడం జరుగుతుందని ప్రజలందరు జిల్లాలో బాలకార్మికులు లేకుండా సమిష్టిగా కృషి చేద్దామని, వారికి కావలసిన అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చిన్న పిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. భావి పౌరులుగా భావించే చిన్నారుల్లో చిరునవ్వుకై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని అందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. జిల్లాలో ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన బాలలను చూసినప్పుడు, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా, మానసికంగా లైంగిక దోపిడీకి గురవుతున్న బాలలను చూసినప్పుడు ఆర్థికంగా దోపిడికి గురవుతున్న బాల కార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచాం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్య, డిసిడిఓ కుసుమ, ఎస్సై రమేష్, ఆపరేషన్ స్మైల్ 9 బృందం తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్ స్మైల్ వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్పీ వెంకటేశ్వర్లు

**శాస్త్రీయ నృత్యంలో ఆ చిన్నారి ఆరితేరింది. మూడేండ్ల కాలంలోనే కూచిపూడి నేర్చుకుని జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చింది. చిన్నారి అభినయం, కళకు అందరూ ఫిదా అవుతున్నారు. పాప గజ్జె కట్టి నాట్యం చేస్తుంటే నాట్య మయూరి అంటూ ప్రశంసిస్తున్నారు. వనపర్తికి చెందిన పల్లెర్ల మహతి ఇటు నాట్యం, కూచిపూడితోపాటు కరాటేలోనూ రాణిస్తూ అందరినీ అబ్బురపరుస్తూ ఆకట్టుకుంటున్నది.**



## నాట్య మహతి..!

- కూచిపూడిలో రాణిస్తున్న వనపర్తి చిన్నారి
- కరాటేలోనూ చిచ్చరపిడుగు
- పదేండ్ల వయస్సులోనే రాష్ట్రస్థాయి పురస్కారాలు
- అందరినీ అబ్బురపరుస్తున్న వైనం

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి18,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణానికి చెందిన దంపతులు పల్లెర్ల లక్ష్మీభార్గవి, జగన్ కూతురు మహతి. పట్టణంలోని చాణక్య పాఠశాలలో చదువుతున్నది. చిన్నప్పటి నుంచి కల్చరల్ యాక్టివిటీస్‌లో ఆసక్తి కనబర్చడంతో తండ్రి కొవిడ్ సమయంలో కూచిపూడిలో శిక్షణ ఇప్పించారు. కూచిపూడి మాస్టర్ మల్లికార్జున్‌తో నాట్యంలో ప్రావీణ్యం పొందేలా చేసి ఇక వెనుతిరిగి చూడలేదు. మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో వివిధ కాంపిటీషన్‌లో పాల్గొంటూ వచ్చింది. నిత్యం ప్రయత్నం చేస్తూ విజయం సాధించేవరకు వెనకడుగు వేయలేదు. వివిధ ప్రదర్శనలు ఇస్తూ అందరినీ మెప్పిస్తూ జాతీయ స్థాయి వైపు అడుగులు వేస్తున్నది. పదేండ్ల వయస్సులో ఇంతటి ప్రతిభ కనబర్చడంపై రాష్ట్రస్థాయిలో నాయకులు, అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నది.

**అవార్డులు,ప్రశంసలు**

శిఖరం ఆర్ట్ థియేటర్,కాచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2022 జూన్ 4న రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో నాట్య జ్యోతి పురస్కారం అందుకున్నది. ప్రచాన్ కళా కేంద్రం చండీఘర్ సహకారంతో కూచిపూడి నృత్యం పోటీల్లో శృతిలయ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఫస్ట్ డివిజన్‌లో మార్కులు సాధించి జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అర్హత సాధించింది. దీంతో అమరికన్ తెలుగు అసోసియేషన్ వంటి అంతర్జాతీయ సంస్థలు నిర్వహవీంధ్ర భారతిలోనూ ప్రదర్శనలిచ్చి ప్రశంసలు పొందింది.

**కరాటేలోనూ రాణిస్తూ..**

చిన్నారి మహతి నాట్య కళతోపాటు కరాటేలోనూ రాణిస్తూ అందరినీ అబ్బురపరుస్తున్నది. పదేండ్ల వయస్సున్న చిన్నారి పంచ్ పడిందంటే ప్రత్యర్థికి చుక్కలు కనిపించాల్సిందే. తనదైన శైలిలో పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ అవార్డులు, రివార్డులను తన సొంతం చేసుకుంటున్నది. తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటేలో పోటీల్లో 2021లో యెల్లో బెల్ట్, 2022లో గ్రీన్ బెల్ట్ సాధించింది. అలాగే వనపర్తి జిల్లా 2021 తైక్వాండో పోటీల్లో బ్రోంజ్ బెల్ట్ సాధించి, సర్టిఫికెట్ అందుకున్నది.



నాట్యం చేస్తున్న చిన్నారి మహతి





కరాటేలో సర్టిఫికెట్ అందుకుంటున్న మహతి

## రోడ్ల విస్తరణకు ప్రజల సహకారం ఎనలేనిది..

**రోడ్ల విస్తరణకు సహకరించిన యజమానులను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్**



**వనపర్తి టౌన్,జనవరి 18 ప్రభాతవార్త:** పట్టణ ప్రజల చిరకాల వాంచ అయిన రోడ్ల విస్తరణ పనులను వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేగవంతంగా జరుగుతున్నాయని అందుకు రోడ్ల విస్తరణ బాదితులు, పట్టణ ప్రజలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని మున్సిపాల్ చైర్మెన్ గట్టు యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాన్‌గల్ రోడ్ పరీద్ మిల్ దగ్గర హోటల్ గోకరి స్వచ్ఛందం హోటల్, ఇంటి నిర్మాణం తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టగా మున్సిపాలిటీ చైర్మెన్ గట్టుయాదవ్ ఆయన తో పాటు స్వచ్ఛందంగా నిర్మాణం తొలగింపు చేస్తున్న పలువురి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణ అనేది గతంలో పట్టన ప్రజల ఒక కళగా మిగిలి ఉండేదని మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ రోడ్ల విస్తరణకు నాంది పలికిందని ఆయన గుర్తు చేశారు. జిల్లా ఘణపురం రహదారిని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అందుకు సహకరించిన రోడ్ల విస్తరణ బాదితులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఎన్.టీ.ఆర్ ఆశయ సాధనకై టీడీపీ పార్టీకి పూర్వవైభవం తెస్తాం..

## కాంగ్రెస్ పార్టీ యూత్ జూడో బూత్ జూడో క్యాక్రమం..



**శ్రీరంగాపురం,జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో బుధవారం యూత్ జూడో బూత్ జోడో పేరిట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి ఆదేశానుసారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నాగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్ రమేష్ బాబు హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలని, పార్టీ యొక్క గొప్పతనాన్ని ప్రతి గ్రామంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వచ్చె ఎన్నికల్లో పార్టీ గెలుపుకు యువత కృసి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ కొంకి రమేష్, నాయకులు శంకర్ నాయుడు, చందు రాజ్ కుమార్, నవీన్, రఘు, సొప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి విరాళాలు..



**శ్రీరంగాపురం,జనవరి 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారి దేవాలయానికి కీ.శే.మొగులమ్మ భర్త చంద్రయ్య ల పేర్లమీద వారి కుమారులు ఆడెం యాదయ్య యాదవ్, తాటిపాముల గ్రామ సర్పంచ్ ఆడెం సత్యం యాదవ్, ఆడెం లక్ష్మీనారాయణ, తోట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులకు రూ.50,116 లు విరాళంగా అందజేయడం జరిగింది. సర్పంచ్ సత్యం యాదవ్ మాట్లా డుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజ లందరిపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ, వెంకయ్య నాయుడు, ఉపసర్పంచ్ కురుమన్న, వార్డు ముంబర్ జి.ఆంజనేయులు, తోట వీర క్షత్రియ సంఘం సభ్యులు జి.రాజు, జి.రామచంద్రయ్య రామదాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పేదలకు వరం..

**మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ యాదవ్**



**అమరచింత,జనవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు దేవుడిచ్చిన వరమని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయిత్రి రవికుమార్ యాదవ్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీకి చెందిన ఇద్దరికి అలాగే మండల పరిధిలోని మోట్లంపల్లి, పిన్నంచర్ల గ్రామాలకు చెందిన ఇద్దరికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో ముందున్నాయని ఆమె అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కోఆప్షన్ రియాజ్ అలీ, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి మాసన్న, బీఆర్ఎస్ ఆయా గ్రామాల అధ్యక్షుడు భగవాన్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేరే ప్రాంతాల వారికి స్థానం కల్పించవద్దు

**జిల్లా బులియన్ గోల్డ్‌స్మిత్ సంఘం అధ్యక్షులు గోవర్ధనచారి**



**కోయిల్‌కొండ,జనవరి 18 ప్రభాతవార్త :** వేరే ప్రాంతాల నుంచి కోయిల్‌కొండ మండలంలో వ్యాపారం చేస్తామని వచ్చే వారికి స్థానం కల్పించవద్దని బులియన్ గోల్డ్‌స్మిత్ జిల్లా సంఘం అధ్యక్షులు గోవర్ధనచారి తెలియజేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరులతో మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారం చేయడానికి ఇక్కడికి వస్తే వారికి అవకాశం కల్పించరాదని తెలియజేశారు. అదేవిధంగా స్థానికంగా ఉండి వ్యాపారం చేసే వారికి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. ప్రజలు కొత్త వ్యాపారస్తులను నమ్మి మోసపోద్దని తెలిపారు. అనంతరం వేరే ప్రాంతం నుంచి వచ్చి వ్యాపారం చేసే వారికి స్థానం కల్పించవద్దని సర్పంచ్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. మండల అధ్యక్షులు నరసింహచారి, ధ్రాన కార్యదర్శి వెంకటాచారి, కార్యదర్శి యాదవచారి, జిల్లా నాయకులు ప్రవీణ్‌చారి, మోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**వెల్దండ,జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉబ్బలగట్టు గ్రామ పంచాయతీ పరిధిలో గల రావిచెట్టుబావి తండాకు చెందిన రాత్లావత్ లక్ష్మిబాయి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ. 5 వేలను ఆయన తరపున గిరిజన సంఘం మండల అధ్యక్షుడు రాత్లావత్ పంతుల నాయక్, కిమ్యానాయక్‌లు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు. ఐక్యత ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని ఏ మాత్రం అధైర్యం చెందకుండా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జైరామ్‌నాయక్, శ్రీనునాయక్, రాజు, లచ్చిరాం, బొడ్కా సద్గనాయక్, మోత్య మహేష్, రాహుల్ నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు డ్రై రన్‌ను

## పరిశీలించిన జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్



**వెల్దండ,జనవరి 18 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. సుధాకర్‌లాల్ తెలిపారు. మండల పరిధిలో నిర్వహించే కంటి వెలుగు డ్రై రన్‌ను బుధవారం సుధాకర్‌లాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో నేటినుంచి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు సంబంధిత గ్రామ పంచాయతీలలో పరీక్షలు చేయించుకుని మందులు కళ్లద్దాలు తీసుకోవాలని సూచించారు. మండల పరిధిలో రెండు బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో వైద్యురాలు స్వరూపారాణితో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టీఆర్..

**సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 9నెలల్లో అధికారంలోకి వచ్చిన మహనీయుడు..**



ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు



అమరచింతలో ...



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది అనంతరం పార్టీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు బి.రాములు, వెం కటయ్య యాదవ్ నందిమల్ల అశోక్, దస్తగిరి, నందిమల్ల, శారత, రవి యాదవ్, ఆస్తిహక్కు, రైతులకు, సబ్సిడీ కరెంటు మండల వ్య వస్థ విద్యార్థులకు ఉపకారవేతనాలు చేపట్టి చరిత్ర సృష్టించిన మహ నీయుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అవసరం ఉదని అందుకే గతంలో పార్టీని వీడిన నాయకులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల రమేష్,ఎండిగౌస్,ఆవులశ్రీను.చిన్నయ్య యాదవ్, హోటల్‌బలరాం,ఎం.బాలునాయుడు,కాగితాల లక్ష్మన్న,ఖాదర్, డి.బాలరాజు,పి.బాలయ్య,కొత్తగొల్లశంకర్,అనిల్,నందిమల్ల వెంకటయ్య, అప్పాయి పల్లి బాలయ్య, చిట్యాల బాలరాజు, పారూక్, తైలం శ్రీను, కార్యాల కార్యదర్శి బి.గోపాల్ పాల్గొన్నారు.

**అమరచింత,జనవరి 18 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలకు అమలు చేసి టీడీపీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయ సాధనకై కార్య కర్తలు టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తెస్తామని టీడీపీ మండల అధ్య క్షుడు మోదీ మనోహర్ రాజు అన్నారు. బుధవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ద యాకర్ రెడ్డి ముద్రించిన క్యాలెండర్ ను ఎన్‌టీఆర్ విగ్రహం ముం దు టీడీపీ నాయకులు క్యాలెండర్ ఆవిష్కరించారు. టీఎన్‌టీయుసీ నాయకులు అబ్రహం, టీడీపీ నాయకులు పి.తిరుమలేష్, పి.ముచెందర్, బుచ్చిరెడ్డి, ప్రభుదాస్, పి.గోపి, బాలరాజు, ఆంజనేయులు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్, జనవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు బంగి గోవిందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆగమనంతోనే తెలుగు ఖ్యాతి విశ్వవిజితం, తెలుగువాడి ఆత్మగౌరవం పెరిగిందన్నారు. హస్తమే సమస్తమైన దేశంలో తెలుగుబిడ్డ ఆవేశం నందమూరి తారకరామారావు తెలుగుదనానికి ప్రతిరూపం తెలుగుదేశం పార్టీ అమ్మబిడ్డకు జన్మనిచ్చేది తొమ్మిది నెలల పవిత్రకాలం. ఎన్టీఆర్ స్థాపించి అధికారం చేపట్టింది కూడా తొమ్మిది నెలల కాలంలోనే పార్టీ అధికారంలోకి రాగానే పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు చేశారన్నారు. అలాగే మహిళలకు సమానహక్కులు కల్పించారు. జనతా వస్త్రాలు, వృద్ధాప్య పింఛన్లు పంపిణీ ఘనత ఆయనకే దక్కిందన్నారు. అలాగే పేదలకు పక్కాఇళ్లు నిర్మించి, రూ. 2 లకే కిలో బియ్యం పథకం అమలు చేయడం జరిగిందని, కూడు,గూడు,గుడ్డ వసతులు కల్పించారన్నారు. యావత్ ప్రపంచానికి దేవుడు ఎలా ఉంటాడో తెలియని పరిస్థితుల్లో చలనచిత్ర పరిశ్రమలో తనదైన శైలిలో రాముడు, కృష్ణుడుగా దర్శనమిచ్చి తెలుగు జాతికి లోకజ్ఞానం కల్పించారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆ మహనుభావుడు స్థాపించిన తెలుగుదేశం పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతిఒక్క కార్యకర్త ప్రతిరోజు ప్రతి గంట ప్రతిక్షణం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తిమ్మప్ప, వెంకటన్న, సైదులు, తిరుపతి, సవారన్న, వెంకట్రాములు, రంగన్న, నర్సింహుడు, పరశురాముడు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ ద్వారా అర్హులైన వారికి రుణాలు అందించాలి



వల్లూరు గ్రామస్తులో మాట్లాడుతున్న బీఎస్పీ పార్టీ నాయకులు రాంబాబు

**ఇటిక్యాల,జనవరి 18 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం బిసి కార్పో రేషన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానించి అర్హులైన వారికి రుణాలు అందించాలని బహుజన సమాజ్ పార్టీ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకున్న అనం తరం ఆయన మాట్లాడుతూ ఏళ్ల గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం బిసిల కు కార్పోరేషన్ ద్వారా రుణాలకు దరఖాస్తులను తీసుకోవడం లేదని ఏళ్ల తరబడి ప్రజలు బిసి రుణాల కొరకు ఎదురుచూస్తున్నారని విమ ర్శించారు. గత నెలలో మైనార్టీలకు కార్పోరేషన్ రుణాల కొరకు దర ఖాస్తులను ఆహ్వానించిందని అదే విధంగా బిసిలకు కూడా కార్పోరేషన్ రుణాల కొరకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఎస్సీ కార్పోరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులు నిరీక్షిస్తున్నారని, వారికి మౌచక పరీక్షలను పూర్తి చేసిన ప్రభుత్వం నిధులను ఎందుకు మంజూరు చేయడం లేదన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బిసిల కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తులను తీసుకోవాలని రెండేళ్లుగా నిరీక్షిస్తున్న ఎస్సీ కార్పోరేషన్‌కు దరఖాస్తు చేసుకున్న ఎస్సీ అభ్యర్థులకు నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామ గోవిందు, నాగన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్వాలలో వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు..

**చలి తీవ్రత వల్ల పంటలు ఎదగడం లేదని వెల్లడి.. మందుల పిచికారికి రైతులకు సూచనలు..**



అల్వాలలో ఎదుగుదల లేని వరిపంటలను రైతులతో కలిసి పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**పెద్దమందడి,జనవరి 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గత నెలలో నాటిన వరి పంటలు ఎదుగుదలకు నోచుకోకపోవడంపై ఈనెల 16వ తేదీన వార్తా దినపత్రికలో ఖంచతికిలన పడ్డ వ్యవసాయం" అనే కథనం రావడంతో అందుకు స్పందించిన మండల ఇన్చార్జీ వ్యవసాయాధికారి కురుమయ్య, ఏఈఓ జయప్రకాష్ తో కలిసి బుధవారం అల్వాల, మంగంపల్లి గ్రామాల్లో రైతుల పొలాలను పరిశీలించారు. గత కొన్నిరోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల నారుమళ్లు, నాటువేసిన వరి పంటలు ఎదగకపోవడంతో పాటు వరి పైరు ఆకుల కొనలు ఎరుపుగా, పసుపు రంగులోకి మారడం జరుగుతుందని దీన్ని నివారణ కోసం పొలంలో నీటిని ఎక్కువ మొత్తంలో నిల్వ ఉండకుండా అడపదడప ఆరబెడుతూ ఉండాలని సూచనలు చేశారు. సూక్ష్మ పోషకాల మిశ్రమం 500గ్రా., 19-19-19 500 గ్రాములు, చిలామిన్ జింకు 700గ్రాములు కలిపి 200 లీటర్ల నీటిలో 10రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని పంట నాటిన 15-20 రోజుల వ్యవధిలో కలుపు తీసి ఎకరాకు 30-40 కీలోల యూరియతో పాటు కార్టప్ హైడ్రోక్లోరైడ్ గులికలు 8-10 కిలోలు చల్లాలని సూచించారు.రైతులు లక్ష్మీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామచందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## చౌదర్‌పల్లిలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

**దేవరకద్ర,జనవరి 18 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చౌదర్‌పల్లిలో కొలువుదీరిన హజ్రత్ మదా రుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చౌదర్‌పల్లిలోని ఈ దర్గా మమతసామరస్యానికి ప్రతీక నిలిచింది. ప్రతి ఏడాది గ్రామ సమీపంలోని హజ్రత్‌మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలను గ్రామస్థులు కులమతాలకు అతీతంగా ఐక్య మత్యంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ ఉర్సు వేడుకలను గ్రామస్థులు, నిర్వహకులు ప్రారంభించారు. ధూలేశ్వర భక్తబృందం,గ్రామస్థులు,భక్తుల అధ్వర్యంలో ఈ ఉర్సు వేడుకలను నిర వ్యహిస్తున్నారు. ఉర్సు ఉత్సవాలలో మొదటి రోజు గంధోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గలీఫా,పూల ఛాదర్‌లచే దర్గాపై కప్పి ప్రత్యేక ఫాతెహాలను నిర్వహించారు. అలాగే ఖవ్వాలి కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు.

**నేడు ఖతం ఫాతెహా..** చౌదర్‌పల్లిలో కొలువుదీరిన హజ్రత్ మదారుషా అసహాది దర్గా ఉర్సు వేడుకలలో భాగంగా గురువారం దర్గాలో ఖతం ఫాతెహా,ఖరాన్ సలాం,శ్రీవారి మహాప్రసాదం, భోజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. చౌదర్‌పల్లి,హాజిలాపూర్ గ్రామాల భక్తులచేత ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి.

## ఘనంగా ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీకి కేక్ తినిపిస్తున్న సర్పంచ్ తదితరులు

**వెల్దండ,జనవరి 18 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు పెద్దాపురం గ్రామంలో నిర్వహంచిన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దండ గ్రామ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్ యాదవ్, కేశమల్ల కృష్ణ, హరికిషన్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్, సర్పంచ్ రామచంద్రరెడ్డి, చేర్క రేవతి రాజశేఖర్, రామకృష్ణతో పాటు పలువురు ఎమ్మెల్సీ కాశిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ఆయనచేత కేక్ కట్‌చేయించి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెడ్డి సేవాసమితి మండల అధ్యక్షులు వై. కృష్ణారెడ్డి, సర్పంచ్ శంకర్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు గోపాల్ నాయక్, దుబ్బతండా శ్రీనునాయక్, కదురాం, అలీ, సజ్యానాయక్, సుధీర్ నాయక్, లక్ష్మణ్ నాయక్‌లతోపాటు తదితరులు ఉన్నారు.

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన జక్కుల చిన్న జంగయ్య యాదవ్



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జంగయ్య యాదవ్

**వెల్దండ,జనవరి 18 ప్రభాతవార్త :** రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేశారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరుల సంక్షేమానికై మరిన్ని నిధులు అందజేసి వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరినట్లు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం..



**వనపర్తి టౌన్,జనవరి 18 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా సోనూసూద్ వృద్ధాశ్రమంలో మాజీ మంత్రి రావుల చంద్రశేఖర్ రెడ్డి సూచన మేరకు అన్నప్రసాద వితరణ టీడీపీ నాయకులు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నందిమల్ల శారదఅశోక్, రాష్ట్ర మైనార్టీ నాయకులు దస్తగిరి, ఎండి గౌస్, డి.బాలరాజు, కొత్త గొల్ల శంకర్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో ఘనంగా విష్ణుసహస్రనామార్చన పారాయణం



**దేవరకద్ర,జనవరి 18 ప్రభాతవార్త:** మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం విష్ణు సహస్రనామార్చ న పారాయణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్‌కు చెందిన విష్ణు సహస్రనా మార్చన సస్సంగ్ వారు ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మదుసూధన్‌కుమార్,మహబూబ్‌నగర్ తిరుమల,తిరుపతి కళ్యాణమండపం మేనేజర్ రామాచారి.చంద్రకళారెడి బృందం సభ్యులతో పాటు వివిద ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగసభకు తరలివెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు



**దేవరకద్ర,జనవరి 18 ప్రభాతవార్త:** ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు దేవరకద్ర మండలంలోని బీఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దేవరకద్ర మండల అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు,నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి,కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీచెన్నకేశవస్వామి లక్షపుష్పార్చన..

**అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామి వారు**





**దేవరకద్ర,జనవరి 18 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ లక్ష్మీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానంలో బుధవారం లక్షపుష్పార్చన పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది స్వామి వారి లక్షపుష్పార్చన పూజా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి లక్షపుష్పార్చన పూజా కార్యక్రమానికి నిర్వహకులు ఘనంగా నిర్వహించారు. దీనికి గాను నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థానంలో ఉదయం 11 గంటలకు ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. వివిధ రకరకాల పూల మద్య స్వామి వారు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితుల వేధ మంత్రాల మద్య ఈ పూజా కార్యక్రమాన్ని ఆచారం ప్రకారం పురో హితులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారం పర్య ధర్మకర్తలు,అర్చకులు, సర్పంచ్ కొండ విజయలక్ష్మి,మాజీ జడ్పీటీసీ లక్ష్మీకాంతరెడ్డిలతో పాటు ఆర్యవైశ్య మహిళలు,పట్టణం ప్రజలు, భక్తులు, నిర్వహకులు ఈ పూజా కార్యక్రమానికి అధికసంఖ్యలో హాజరై స్వామి వారికి పూజలు నిర్వహించారు.



## ఎల్‌ఓసీ చెక్కు అందజేత



ఎల్‌ఓసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**వీపనగండ్ల, జనవరి 18 ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన ఎ.అలివేలమ్మ భర్త ఎల్లయ్య క్యాన్సర్ వ్యాధితో బాధపడు తున్నాడని వారి పరిస్థితిని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కి వివరించగా ఆయన స్పందించి సీఎం ఆర్ఎఫ్ పథకం కింద రూ.1.50లక్ష ఎల్ఓసీ మంజూరు చేయించారు. బుధవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ వినతిని మన్నించి రూ.1.50లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్గర్‌చర్ల బీఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, బాబురెడ్డి, మాణిక్య రెడ్డి, దండు రాము, విజయ్, తదితరులు ఉన్నారు.

## సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 18 ప్రభాతవార్త:** సగరుల (ఉప్పరుల) అభివృద్ధి కోసం ప్రతి సగరుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని మహబూబ్‌నగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షులు,సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణీల్ చందర్ సగర అన్నారు. బుధవారం సాయంత్రం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సగర సంఘం భవనంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం పెద్దలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం తరపున సగరుల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సగర జాతిలో ఉన్న జిల్లాలోని బీద విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, అదే విధంగా సంఘం పటిష్టంగా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సంఘం పెద్దలతో సమాలోచనలు చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నట్లు ఆయన వెల్లడించారు. సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యంసాగర్, ఉపాధ్యక్షులు రఘుసాగర్, కోశాధికారినారాయణసాగర్, జిల్లా గౌరవ సలహాదారులు రవిందర్‌సాగర్, బుడ్డన్న సాగర్,యువజన సంఘం అధ్యక్షులు తరుణ్ సాగర్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి శ్రీధర్‌సాగర్, సత్యన్న సాగర్, రిటైర్డ్ ఎంఈఓ చెన్నకిష్టన్న, నవీన్ సాగర్, శివసాగర్ పాల్గొన్నారు.

## తాత్కాలిక రహదారి పనుల్లో పురపాలక వర్గం



తాత్కాలిక రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ అధికారులు

**పెబ్బేరు, జనవరి 18 ప్రభాతవార్త:** పురపాలక కేంద్రంలో తాత్కాలిక రహదారి పనులను బుధవారం పురపాలక చైర్‌పర్సన్ ఎదుండల కరుణశ్రీసాయి కమీషనర్ జాన్ కృపాకర్ లు చేయించారు. పెబ్బేరు పట్టణ పరిధిలో అంగరంగ వైబవంగ జరిగే శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి జాతర ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నవంటి తాత్కాలిక రహదారి ఏర్పాటు పనులను చేయించారు. ఈదారి పీజేపీ కెనాల్ మీదుగా విలేకరుల భవన సముదాయం ముందు సంతదారి గుండాభాగ్యలక్ష్మీ హోటల్ వరకు చేయబడుతుంది కావున జాతర సమయంలో ప్రజలు ఇట్టి దారాని వినియోగించుకోగలరని మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి, మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, మున్సిపల్ కౌన్సిలర్ చిన్న ఎల్లరెడ్డి, ఏఈ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికై విరాళం అందజేత

**కొత్తకోట, జనవరి 18 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రం సమీపంలోని హైదరాబాద్ రోడ్డులో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికై ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు బుధవారం రూ.26వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వాకింగ్ క్లబ్ సభ్యులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్ సంధ్యరవీందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అతి పెద్ద ఛత్రపతి విగ్రహాన్ని నిర్మించడం అందులో తాము భాగస్వాములు కావడం సంతోషిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లస్వామి,రాములు యాదవ్, రాంరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కృష్ణ, గుంత శివ, రామకృష్ణ, నగేష్, తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి కంటి వెలుగు ప్రత్యేక శిబిరం



బిజినేపల్లిలో కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి డా. సుధాకర్‌లాల్

**బిజినేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:** జిల్లా వైద్యారోగ్య శాఖ ద్వారా మండల పరిధిలోని లట్టుపల్లి, పాలెం, బిజినేపల్లి గ్రామాల్లో గురువారం నుండి 13 రోజులపాటు కంటివెలుగు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు లట్టుపల్లిలోని రైతు వేదికలో ప్రత్యేక కంటి వెలుగు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బుధవారం లట్టుపల్లి వైద్యాధికారి డా. బి. శ్రీకాంత్ తెలిపారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే ప్రజలు తమవెంట ఆధార్ కార్డు నంబర్, ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకుని రావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దూరపు చూపు, దగ్గర చూపు, దృష్టి లోపం ఉన్న వారికి, అద్దాలు అవసరమైన వారికి, కంటి అద్దాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్నవారిని గుర్తించి వారికి తదుపరి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ కంటి శిబిరాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. కంటి వెలుగు శిబిరాలను జిల్లా వైద్యాధికారిడా. సుధాకర్‌లాల్,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్ లు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అధికారుల సమీక్ష సమావేశం



**మూసాపేట, జనవరి 18 ప్రభాతవార్త:** మూసాపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ మంజుల స్పెషల్ ఆఫీసర్ రాధా రోహిణి ఆధ్వర్యంలో గురువారం నుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక అధికారి పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ స్వరూప, ఎస్సై నరేష్, ఏఈ లక్ష్మణ్‌గౌడ్, ఎంపిఓ సరోజ,మండల వ్యవసాయ అధికారి రాజేందర్‌రెడ్డి, డా. షబానా, ఆర్ఐ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంటి పరీక్షలకు సర్వం సిద్ధం

● కంటి వెలుగు కార్యక్రమానికి ఏర్పాట్ల పరిశీలన



కంటి వెలుగు డెమో కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారులు

**ఖిల్లాఘణపురం, జనవరి18 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కమలుద్దీన్‌పూర్ పీహెచ్‌సీ జల్లాఘణపురం పీహెచ్‌సీ పరిధిలో ఈనెల 19న కంటి వెలుగును ప్రారంభించడానికి మండల పరిధిలోని కోతులకుంట తాండ, వెనికి తాండ గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. కంటి వెలుగు కేంద్రాల్లో పండుగ వాతావరణం కనపడే విధంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కంటి వెలుగు నరీక్ష కేంద్రాలను ఎంపీడీఓ విజయ్ కుమార్ వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రాల్లో గ్రామస్తులతో సేకరించాల్సిన ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ వివరాలతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క వయోజనుడికి కంటి పరీక్షలు చేసే విధానాన్ని మాక్‌డ్రిల్ చేసి అవగాహన గావించారు. కంటి వెలుగు పరీక్ష క్యాంపు కొరకు ఎంపిక చేసిన ప్రదేశాలలో షామియానాలు, కుర్చీలు, టేబుల్స్, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల, విద్యుత్ సదుపాయాలు కల్పించాలని గ్రామ పంచాయితీల పరిధిలో ఆయా గ్రామాల సర్పంచులకు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. కంటి వెలుగు పరీక్షలకు సంబంధించిన తేదీలను షెడ్యూల్ ను గ్రామాల్లో టాం టాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అందత్వాన్ని నివారించడమే లక్ష్యంగా కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. కంటి పరీక్షలు చేసిన అనంతరం అవసరమైన లబ్ధి దారులకు కంటి అద్దాలు అందజేయాలని అన్నారు. కంటి వెలుగు శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయా లని అన్నారు. కంటి వెలుగు శిబిరాలకు వచ్చే వారికి తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం వైద్యాధి కారులు కంటి వెలుగు డెమోను నిర్వహించారు. కంటి వెలుగుపై ప్రతి ఒక్కరికి గ్రామాల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచు లు శ్రీనునాయక్, రాజునాయక్, ఎంపీఓ రాజు,ఎస్ఐ వెంకటేష్ గౌడ్, వైద్యాధికారులు ప్రవీణ్ కుమార్, శరత్, పంచాయితీ కార్యదర్శులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించండి



మాట్లాడుతున్న శ్రీరంగాపూర్ జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్

**శ్రీరంగాపురం, జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ బుధవారం తన నివాసం నుండి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టుకు భీమా నెట్టెంపాడు కాల్వలకు నీళ్ల ఇప్పటికే వారబందీగా నీళ్ల అందిస్తున్నప్పటికీ జూరా ప్రాజెక్టులో 5ఫీట్లు ఇప్పటికే తగ్గాయని అధికారులు తెలపడం జరిగిందని, ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే పూర్తిస్థాయి చివరి ఆయకట్టుకు ప్రభుత్వ అధికారులు, నాయకులు నిర్వహించిన ఐఏబీ సమావేశానికి విలువ ఏముంటుందని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ముందుచూపుతో పక్కనుండే రాష్ట్రంలో చర్చించి వనపర్తి జిల్లాలో వేసుకున్న పంటలు రైతులు నష్టపోకుండా ఇప్పటికే వారంలో మూడు రోజులు హాలిడే, నాలుగు రోజులు కాల్వల ద్వారా నీరు వస్తుందని చెప్పి అది కూడా అమలుకాని పరిస్థితుల్లో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని పెబ్బేరు మండలం సూగూరు, బునాదిపురం, శ్రీరంగాపురం మండలంలోని జానంపేట తదితర గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే వనపర్తి జిల్లా యంత్రాంగం, ఈ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు సంబం దించిన ప్రజాప్రతినిధులు జోక్యం కల్పించుకోని రైతాంగానికి పూర్తిస్థాయి నీళ్ల ఇవ్వాలని లేనిపక్షంలో రైతాంగం కొరకు ఎలాంటి నిరసన కార్యక్రమానికి కూడా వెనకాడబోమని, అవసరమైతే రైతాంగానికి మేలు చేయడానికి హైవే దిగ్బంధనం కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నామని జాప్యం లేకుండా ఈ సమస్యను పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామని ఆయన హెచ్చరించారు.

# రజకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● వనపర్తి జిల్లా రజక సంఘం అధ్యక్షులు విజయ్



రజక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్‌ని అభినందిస్తున్న రజక సంఘం కులపెద్దలు

**ఖిల్లాఘణపురం, జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన రజక సంఘం నాయకులు విజయ్ ని జిల్లా రజక సంఘం సమావేశంలో మంగళవారం జిల్లా రజక సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా జరక సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం జరకులకు అన్ని రకాలుగా సహకారం అందించాలని ఆకాంక్షించారు. ల్యాండ్రీ షాపులకు సబ్సిడీ మీద విద్యుత్ అందించాలని అన్నారు. రజక సంఘం నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన విజయ్ ని రజక సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. తనపై నమ్మకం ఉంచి వనపర్తి జిల్లా రజక సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు రజక సంఘం కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం కులపెద్దలు, విశ్రాంత ఉద్యోగుల కోర్ కమిటీ సభ్యులుజీజే శ్రీనివాసులు, పాపన్న, వెంకటరాములు, కొండయ్య, పోలీస్ వెంకటస్వామి,నీలంలక్ష్మయ్య,పాలకొండ సత్యనారాయణ. ఆంజనేయులు, ఎర్ర సత్యనారాయణ, బాలస్వామి, కొత్తకోట లక్ష్మయ్య, వనపర్తి ప్రవీణ్, మహేందర్, ఆత్మకూరు బాలరాజు, మదనాపురం బాలస్వామి, రిటైర్డ్ ఉద్యోగులు పాపన్న, వెంకటరాములు, కొండయ్య, ఆంజనేయులు, థాయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# నష్టపోయిన వ్యవసాయ రైతులకు న్యాయం చేయాలి : బీఎస్పీ



రైతులతో మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు ఆకెపోగు రాంబాబు

**అలంపూర్, జనవరి 18 ప్రభాతవార్త:** జోగులాంబ మానోపాడు పాలకులు నిరుద్యోగులతో పాటు వ్యవసాయ రైతులను కూడా విస్మరించారని బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆకెపోగు రాంబాబు అన్నారు. బుధవారం ఆయన మానవపాడు మండల పరిధిలోని బోరవెల్లి గ్రామంలో పర్యటించారు. పంటలకు తెగుళ్ల సోకి నాశనం అయ్యాయని వ్యవసాయ రైతులు తమ సమస్యలను తమకు విన్నవిస్తున్నారన్నారు. మండల వ్యాప్తంగా వేసిన మిరప పంటలు పూర్తిగా తెగుళ్ల సోకి నాశనమైందని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు తెగుళ్ల సోకి నష్టపోయిన వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. మిరపలో తెల్లరంగు ఉన్న మిరపను రాష్ట్ర ప్రభుత్వమే గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలన్నారు. పాలక ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు నిరుద్యోగులను కూడా విస్మరించిందన్నారు. ఉపాధ్యాయ పోస్టుల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, కానీ నేటికి ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్లు జారీ చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్‌ను జారీ చేయడంతోపాటు నష్టపోయిన వ్యవసాయ రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తెలంగాణ గీత కార్మికుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఐ రామన్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు

**వీపనగండ్ల, జనవరి 18 ప్రభాతవార్త:** తెలంగాణ గీత కార్మికుల సంఘం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 2023 నూతన క్యాలెండర్ ను ఎస్ఐ రామన్‌గౌడ్, అగ్రికల్చర్ ఏఓ డాగేశ్వర్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్రగౌడ్ ఇతర నాయులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రామన్‌గౌడ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరు సుఖంగా ఉండాలని, ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు రామచంద్రగౌడ్ మాట్లాడుతూ 560 జీవో ప్రకారం సొసైటీలకు 5ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని కోటివరాల పథకంలో ఇచ్చిన భూములకు నీటి వసతి కల్పించి పొట్టి తాటీ,ఈత,ఖర్జూర, జీనుగు మొక్కలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికి ప్రమాద నివారణకు సేఫ్టీ మోకు ఇవ్వాలని, సభ్యులందరికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా గీత కార్మికుల సంక్షేమం గురించి ఎక్కువగా దృష్టి పెట్టాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు గౌడ్, బాలగౌడ్, మోహన్ గౌడ్, వెంకటన్న గౌడ్, శశిధర్ గౌడ్, రామన్‌గౌడ్, జగదీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజీజ్ అహ్మద్‌ఖాన్



లోక్‌అదాలత్‌లో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయవాది హాజీజ్ అహ్మద్‌ఖాన్

**వనపర్తి రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయవాది హాజీజ్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత లో అత్యధిక కేసులుపరిష్కారం అయ్యేలాచర్యలు తీసు కోవాలని పోలీసు అధికారులకు సూచించారు. క్రిమినల్ కేసులు, సివిల్ కేసులతో పాటు ఎక్సైజ్ కేసులు ప్లీజ్ బార్గేనింగ్ కేసులు పరిష్కరించేం దుకు కక్షదారులకు అవగాహన కల్పించాలని కోరారు.లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం అవ్వడం వల్ల కక్షిదారులు ఇద్దరు విజయం సాధించి నట్లు అవుతుందని అన్నారు. లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పులకు అప్పీలు చేసుకునే అధికారం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయన సేవా సంస్థ సెక్రటరీ రజిని, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవికుమార్, ఎస్పీ అపూర్వరావు, డీఎస్పీ ఆనంద్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దావత్ ఏ ఇస్లామి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**వంగూరు, జనవరి 18 ప్రభాతవార్త:** దావత్ ఏ ఇస్లామీ హింద్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దావత్ ఏ ఇస్లామి అనుబంధ సంస్థ గరీబ్ నవాజ్ ఫౌండేషన్ ద్వారా కమిటి బాధ్యులు ముహమ్మద్ నిరంజన్ బాబా అత్తారి, సయిూద్ హస్సన్ అత్తారి,ముహమ్మద్ హబీబ్ అత్తారి, ముహమ్మద్ అన్వర్ అత్తారి, ముహమ్మద్ జాకీర్ అత్తారి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఫుట్‌పాత్‌లు, బస్టాండ్, దుకాణాల ముందు చలిలో ఇబ్బంది పడుతున్న పేదలను గుర్తించి వారికి దుప్పట్లను అందించారు. గరీబ్ నవాజ్ ఫౌండేషన్ ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలోని పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నట్లు బాబా అత్తారి తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దుప్పట్ల పంపణీ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అహ్మదుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

### కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ మేఘారెడ్డి



**పెద్దమందడి, జనవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి మేఘారెడ్డి అన్నారు. నేడు పెద్దమందడి మండలపరిధిలోని వీరాయపల్లి గ్రామంలో ప్రారంభం అవుతున్నట్లు ఎంపిపి మేఘారెడ్డి తెలిపారు. అదే విధంగా వెల్టూరు గ్రామంలో కంటి వెలుగు గ్రామపంచాయితీ కార్యాలయంలో ప్రారంభం అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. కంటి వెలుగు కార్యక్రమం 100 రోజుల వరకు ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలోనే పరీక్షలు చేసుకోవాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పీఎసీఎస్ ద్వారా దీర్ఘకాలిక రుణాల అందజేత



దీర్ఘకాలిక రుణాలు అందజేస్తున్న పీఎసీఎస్ చైర్మన్ మురళీధర్‌రెడ్డి

**ఖిల్లాఘణపురం, జనవరి 18 ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరతి సంఘం ఘనపూర్ ఆధ్వర్యంలో బుధవారం రైతులకు దీర్ఘకాలిక రుణాలను పీఎసీఎస్ చైర్మెన్ మురళీధర్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృసి చేస్తుందని అన్నారు. మండల పరిధిలోని లబ్దిదారులకుదీర్ఘకాలిక రుణాలు 6మందికి రూ.38,40.000 లచెక్కులను పీఎసీఎస్ ద్వారా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తుందని గుర్తు చేశారు. ఈకార్య క్రమంలో పీఎసీఎస్ ఉపాధ్యక్షుడు క్యామరాజు, డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సీఈఓ ఎస్.ప్రకాష్ కార్యాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నేడు కంటి వెలుగు ప్రారంభం

**ఇటిక్యాల, జనవరి 18 ప్రభాతవార్త:** దృష్టిలోపాన్ని సవరించి కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వారిని పరీక్షించి కంటి అద్దాలు పంపణీ చేసే కార్యక్రమం నేడు గురువారం మండల పరిధిలోని వల్లూరు, ఇటిక్యాల మండల కేంద్రాలలో ప్రారంభిస్తున్నట్లు డా.సందీప్ నాయక్ తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమానికి అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం హాజరై ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో రెండు టీంలుగా కార్యక్రమం కొనసాగుతుందని టీం వన్ డాక్టర్‌గా నవీన్, ఆప్తాలమిక్ టెక్నిషియన్‌గా మంజుల,రెండో టీంకు డా.నందిని, ఆప్తాలమిక్ టెక్నిషియన్‌గా మహేష్, విధులు నిర్వహిస్తారని డా.సందీప్ నాయక్ తెలిపారు. వీరితో పాటు హెల్త్ సూపర్‌వైజర్‌లు, డాటాఎంట్రీ ఆపరేటర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,కంటివెలుగు కార్యక్రమంలోపాల్గొంటున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

**ఖిల్లాఘణపురం, జనవరి 18 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం జెండా దిమ్మపై ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి బుధవారం టీడీపీ పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు జల్లా ఘణపురం ఉపసర్పంచ్ యాదగిరి మాట్లాడుతూ ఎన్‌టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలకు భారతరత్న బిరుదు ఇవ్వాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగు ప్రజలకు నాజకీయ ఓనమాలు నేర్పిన ఘనత మాజీ సీఎం ఎన్‌టీఆర్ కు లభిస్తుందని అన్నారు. తెలుగు వారి కీర్తి ప్రతిష్టతలను దశదిశల వ్యాప్తి చేసిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులుగా పార్టీని స్థాపించిన 9నెలల్లోనే తెలుగు ప్రజల ఆశీర్వాదంతో తిరుగులేని మెజార్టీ సాధించి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. అనంతరం ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మాజీ సర్పంచ్ పర్వతాపూర్ టీ.బాలస్వామి, టీడీపీ పార్టీ వైస్ కన్వీనర్ తిరుపతి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అమరేందర్, పి.శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై సుంకులమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి



**అలంపూర్, జనవరి 18 ప్రభాతవార్త:** బుధవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పరిధిలోని శేరుపల్లి గ్రామంలో జరిగిన మనోహర్‌రెడ్డి ఆహ్వానం మేరకు సుంకులమ్మ దేవత సందర్భంగా ఏర్పాటు చేసిన విందుకు అలంపూర్ బిఆర్ఎస్ యువ నాయకులు ఆర్. కిశోర్ హాజరయ్యారు. అలాగే శేరుపల్లి గ్రామ ప్రజలపై సుంకులమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కార్యక్రమంలో పురుషోత్తం, విజయ్‌పాండు, రజాక్, రాజు, కృష్ణ, దినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**వీపనగండ్ల, జనవరి 18 ప్రభాతవార్త:** జిల్లా పంచాయితీ అధికారి పర్యటనలో భాగంగా బుధవారం పుల్గర్‌చర్ల గ్రామంలో జరుగుతున్న తెలంగాణ క్రీడా ప్రాంగణం పనులను పరిశీలించడం జరిగింది. త్వరగా క్రీడా ప్రాంగణం పనులు పూర్తి చేయాలని అన్నారు. పంచాయితీకార్యదర్శి రాఘవేందర్‌ని ఆదేశించడం జరిగింది. అనంతరం గోవర్ధనగిరి గ్రామంలో నేడు జరగబోయే కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా మంచినీరు టెంటు, తదితర వసతులు కల్పించాలని పారిశుద్ధ్యం కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ బద్రినాథ్, ఆశవర్కర్లు గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు రాజాపూర్‌కు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి రాక

**రాజాపూర్, జనవరి 18 ప్రభాతవార్త:** జడ్చర్ల నియోజకవర్గ ప్రదాత, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం ఉదయ 9 గం.లకు రాజాపూర్‌కు రానున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వెలుగు కార్యక్రమం, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, మండల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే రానున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకలు, బిఆర్ఎస్ పార్టీ సైనికులు, పత్రికా మిత్రులు, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**వంగూరు, జనవరి 18 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం సందర్భంగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, మైసిగండి మైసమ్మ దేవాలయంలో ఆశీస్సులు అందుకున్నారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కోరిక మేరకు కడ్తాల, మైసిగండి, ఆమనగల్, పెద్దాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కేకులను కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అంతకు ముందు డా. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు.

## డిసిఎం, మినీ బస్సు ఢీకొని ఐదుగురికి గాయాలు




డిసిఎం ఢీకొనడంతో నుజ్జు నుజ్జయిన మినీ బస్, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తరలిస్తున్న దృశ్యం

**మూసాపేట, జనవరి 18 ప్రభాతవార్త:** మూసపేట మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై డిసిఎం, మిని బస్ ఢీకొని ఐదుగురికి గాయాలయ్యాయి. మూసపేట ఎస్సై నరేష్ కథనం ప్రకారం టిఎస్03 యుసి 5182 నంబర్ గల మిని బస్ మూసపేట సమీపంలో ముందు వెళ్తున్న డిసిఎంను క్రాస్ చేయబోయి డిసిఎంను ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో సుదర్శన్‌రెడ్డి (50), మల్లారెడ్డి (55), గోపాల్‌రెడ్డి (40), స్వరూప (45), శ్రీసాయి (25)లు గాయపడినట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారిని వెంటనే ఎల్అండ్‌టి అంబు లెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

## తాత్కాలిక రహదారి పనుల్లో పురపాలక వర్గం

**పెబ్బేరు, జనవరి 18 ప్రభాతవార్త:** పురపాలక కేంద్రంలో తాత్కాలిక రహదారి పనులను బుధవారం పురపాలక చైర్‌పర్సన్ ఎదుండల కరుణశ్రీసాయి కమీ షనర్ జాన్ కృపాకర్ లు చేయించారు. పెబ్బేరుపట్టణ పరిధిలో అంగరంగవైబవంగ జరిగే శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరిదేవి జాతర ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నవంటి తాత్కాలిక రహదారి ఏర్పాటు పనులను చేయించారు. ఈదారి పీజేపీ కెనాల్ మీదుగా విలేకరుల భవన సముదాయం ముందు సంతదారి గుండాభాగ్యలక్ష్మీ హోటల్ వరకు చేయబడుతుంది కావున జాతర సమయంలో ప్రజలు ఇట్టి దారాని వినియోగించుకోగలరని మున్సిపల్ చైర్ పర్సన్ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి, మున్సిపల్ కమీషనర్ జాన్‌కృపాకర్, మున్సిపల్ కౌన్సిలర్ చిన్న ఎల్లరెడ్డి, ఏఈ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికై విరాళం అందజేత

**కొత్తకోట, జనవరి 18 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రం సమీపంలోని హైదరాబాద్ రోడ్డులో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికై ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు బుధవారం రూ.26వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సంద ర్భంగా వాకింగ్ క్లబ్ సభ్యులు శేఖర్ గౌడ్, కౌన్సిలర్ సంధ్య రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అతి పెద్ద ఛత్రపతి విగ్రహాన్ని నిర్మించడం అందు లో తాముభాగస్వాములు కావడం సంతోషిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎల్లస్వామి, రాములుయాదవ్, రాంరెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కృష్ణ, గుంత శివ, రామకృష్ణ, నగేష్, పాల్గొన్నారు

## నేటి నుండి కంటి వెలుగు ప్రత్యేక శిబిరం

**బిజినేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:** జిల్లా వైద్యారోగ్య శాఖ ద్వారా మండల పరిధిలోని లట్టుపల్లి, పాలెం, బిజినేపల్లి గ్రామాల్లో గురువారం నుండి 13 రోజులపాటు కంటివెలుగు ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు లట్టుపల్లిలోని రైతు వేదికలో ప్రత్యేక కంటి వెలుగు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు బుధ వారం లట్టుపల్లి వైద్యాధికారి డా. బి. శ్రీకాంత్ తెలిపారు. కంటి వెలుగు శిబి రాలకు వచ్చే ప్రజలు తమవెంట ఆధార్ కార్డు నంబర్, ఫోన్ నంబర్ తప్ప నిసరిగా తీసుకుని రావాలని సూచించారు. ప్రతి ఒక్కరికి శిబిరంలో కంటి పరీ క్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దూరపు చూపు, దగ్గర చూపు, దృష్టి లోపం ఉన్న వారికి, అద్దాలు అవసరమైన వారికి, కంటి అద్దాలు అందు బాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు ఉన్నవారిని గుర్తించి వారికి తదుపరి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ కంటి శిబిరాలను విని యోగించుకోవాలని ఆయన కోరారు. కంటి వెలుగు శిబిరాలను జిల్లా వైద్యా ధికారిడా. సుధాకర్‌లాల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవికుమార్ నాయక్ లు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు.

## రోడ్ల విస్తరణకు ప్రజల సహకారం ఎనలేనిది..

### రోడ్ల విస్తరణకు సహకరించిన యజమానులను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్

**వనపర్తి టౌన్, జనవరి 18 ప్రభాతవార్త:** పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన రోడ్ల విస్తరణ పనులను వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక చొరవతో వేగవంతంగా జరుగుతున్నాయని అందుకు రోడ్ల విస్తరణ బాదితులు, పట్టణ ప్రజలు అందిస్తున్న సహకారం ఎనలేనిదని మున్సిపాల్ చైర్మెన్ గట్టు యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పాన్‌గల్ రోడ్ పరిద్ మిల్ దగ్గర హోటల్ గోకరి స్వచ్చందం హోటల్, ఇంటి నిర్మాణం తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టగా మున్సిపాలిటీ చైర్మెన్ గట్టుయాదవ్ ఆయన తో పాటు స్వచ్చందంగా నిర్మాణం తొలగింపు చేస్తున్న పలువురి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణ అనేది గతంలో పట్టన ప్రజల ఒక కళగా మిగిలి ఉండేదని మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవ రోడ్ల విస్తరణకు నాంది పలికిందని ఆయన గుర్తు చేశారు. జల్లా ఘణపురం రహదారిని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు అందుకు సహకరించిన రోడ్ల విస్తరణ బాదితులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

## కాంగ్రెస్ పార్టీ యూత్ జూడో బూత్ జూడో క్యాక్రమం

**శ్రీరంగాపురం, జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శ్రీ రంగనాయక స్వామి ఆలయ ఆవరణలో బుధవారం యూత్ జూడో బూత్ జోడో పేరిట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి ఆదేశా నుసారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నాగౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్ రమేష్ బాబు హాజ రయ్యారు. పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలని, పార్టీ యొక్క గొప్పతనాన్ని ప్రతి గ్రామంలో ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వచ్చె ఎన్నికల్లో పార్టీ గెలుపుకు యువత కృసి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు సాగర్, అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆవుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ కొంకి రమేష్, నాయకులు శంకర్ నాయుడు, చందు రాజ్ కుమార్, నవీన్, రఘు, సొప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయానికి విరాళాలు

**శ్రీరంగాపురం, జనవరి 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల గ్రామం లో చౌడేశ్వరి అమ్మవారి దేవాలయానికి కీ. శే.మొగులమ్మ భర్త చంద్రయ్య ల పేర్లమీద వారి కుమారులు ఆడెం యాదయ్య యా దవ్, తాటిపాముల గ్రామ సర్పంచ్ ఆడెం సత్యం యాదవ్, ఆడెం లక్ష్మీనారాయణ, తోట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులకు రూ.50,116 లు విరాళంగా అందజేయడం జరిగింది. సర్పంచ్ సత్యం యాదవ్ మాట్లా డుతూ అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజ లందరిపై ఎల్లప్పుడు ఉండాలని కోరుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతమ్మ, వెంకయ్య నాయుడు, ఉపసర్పంచ్ కురుమన్న, వార్డు ముంబర్ జి.ఆంజనేయులు, తోట వీర క్షత్రియ సంఘం సభ్యులు జి.రాజు, జి.రామచంద్రయ్య రామదాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

**●కంటి వెలుగు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి : వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వసతులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష

**వనపర్తి ప్రతినిధి, జనవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలలో ప్రజలందరు కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్‌యాస్మిన్ భాష అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండో దశ కార్యక్రమం బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించారని ఆమె తెలిపారు. నేటి నుండి జిల్లాలో ఉదయం 9గంటలకు కంటి వెలుగు శిబిరాలు ప్రారంభమవుతున్నాందున జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ప్రజలందరు కంటి వెలుగు శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. జిల్లా జనాబా 5లక్షల77వేల 758మందికి గాను 18 సంవత్సరాలు నిండిన 4లక్షల52వేల 968మందికి పరీక్షలు నిర్వహించడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, జిల్లాలో ఉన్న 255గ్రామ పంచాయితీలలో 22బృందాలను 80 మున్సినాలిటీ వార్డులలో 6బృందాలను మొత్తం 28 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. కంటి వెలుగు పరీక్షలలో ప్రతిస్థాయిలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఈనెల 11వతేదీన జిల్లా మంత్రి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారుల అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగిందని అలాగే మండల స్థాయిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకొని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద రదీ లేకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటూ ఉదయం కొంత మంది సాయంత్రం కొంత మంది ఏర్పాటుతో రోజు దాదాపు గ్రామీణ ప్రాంతాలలో 300, పట్టణ ప్రాంతాలలో 400మందికి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నాట్లు ఆమె తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరిని కంటి వెలుగులో భాగస్వ్యాం చేయడం జరిగిందని, ప్రోగ్రాం ఆఫీసర్స్ ప్రతి రోజు తనిఖీ చేస్తారని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని, జిల్లా కలెక్టర్ కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. కంటి వెలుగు పరీక్షకు వచ్చే ప్రజలు తమ వెంట ఆధార్‌కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని ఆమె కోరారు. జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో జిల్లాలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలందరు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తమ కంటి సమస్యలను దూరం చేసుకోవాలని ఆమె కోరారు.



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

## ఘనంగా ముగిసిన వావిలాల శ్రీశివాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

**● ఆకట్టుకున్న సీనియర్ కేటగిరి బండలాగుడు పోటీలు**

**ఇటిక్యాల, జనవరి 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వావిలాల గ్రామంలో వెలసిన శ్రీ శివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు కొనసాగాయి. జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో జూనియర్, సీనియర్ కేటగిరి బండలాగుడు పోటీలు, చందరాళ్లు ఎత్తు పోటీలు తదితర వాటిని నిర్వహించారు. బుధవారం ముగింపు రోజు సీనియర్ కేటగిరి బండలాగుడు పోటీలు నిర్వహించారు. కేటగిరి బండలాగుడు పోటీలలో గెలుపొంది ఆరుగురు విజేతలను ఎంపిక చేశారు. సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఎస్సీ సురెందర్‌రెడ్డికి చెందిన ఎద్దుల జతకు మొదటి బహుమతి రూ. 60 వేలు, అనంతపురం జిల్లా గార్లదిన్నె గ్రామం రామాంజనేయులుకు చెందిన ఎద్దుల జతకు రెండవ బహుమతి రూ. 50వేలు, నంద్యాల జిల్ల కొత్తకోట గ్రామానికి చెందిన డా. గురునాథ్‌కు చెందిన ఎద్దుల జతకు మూడో బహుమతి రూ. 40 వేలు, నంద్యాల జిల్లా కొత్తకోటకు చెందిన డా. రామ్మోహన్ ఎద్దుల జతకు రూ. 30 వేలు, అనంతపురం జిల్లా సొమ్మలదొడ్డి గ్రామానికి చెందిన కె. రామసుబ్బారెడ్డి ఎద్దుల జతకు 20 వేల రూపాయలు, అనంతపురం జిల్లా, కృష్ణాపురం గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి ఎద్దుల జతకు 6వ బహుమతి 10 వేలు, అదేవిధంగా నంద్యాల జిల్లా పెసరవాయి గ్రామానికి చెందిన సయ్యద్ కలాం ఎద్దుల జతకు ఏడవబహుమతికి ఎంపిక కాగా వారికి శ్రీశివాంజనేయ కమిటి ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. ఆయా కేటగిరి బండలాగుడు పోటీలకు యాంకర్‌గా రామానాయుడు, అబ్దుల్ కలాం, అడ్మిన్‌గా డి.కృష్ణ, లింగం, రేవంత్, లైవ్‌గా ఆర్కె కన్నా వ్యవహరించారు. ఉత్తమ రథసారథిగా రవిని ఎంపిక చేశారు. మూడు రోజులపాటు జరిగిన బండలాగుడు పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుండి యువకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని బండలాగుడు పోటీలను వీక్షించారు. వావిలాల గ్రామంలో శ్రీ శివాంజనేయస్వామి జాతర బ్రహ్మోత్సవాలు, అదేవిధంగా వివిధ రకాల క్రీడా పోటీలు విజయవంతం చేసేందుకు గ్రామ ప్రజా ప్రతినిధులు, శ్రీ శివాంజనేయ కమిటి సభ్యులు, గ్రామస్తుల సహకారంతో విజయవంతం చేశారు.



వావిలాల గ్రామంలో కొనసాగుతున్న సీనియర్ కేటగిరి బండలాగుడు పోటీలు

# పార్టీ బలోపేతం చేయండి

- గ్రామ స్థాయిలో వైఎస్ఆర్ పథకాలను ప్రచారం చేయాలి
- 2024 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి
- వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పిట్ట రాంరెడ్డి, గట్టు రాంచంద్రయ్య
- భూత్పూర్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికార ప్రతినిధి రాంచంద్రయ్య

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి18, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో వైఎస్ఆర్ తెలం గాణ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పిట్ట రాంరెడ్డి, గట్టు రాంచంద్రయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భూత్పూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర అధికార ప్రతి నిధులతో పాటు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కవిత హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరులో వైఎస్ ఆర్అభిమానులు లక్షల్లో ఉన్నారని వారందరినీ ఒకే తాటిపైకి తేవాల న్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు షర్మిల పాలమూరులో జరిపిన పాద యాత్ర కు విశేష స్పందన లభించిందని గుర్తు చేశారు. తెలంగాణ పార్టీ అని చెప్పుకొనే హక్కు అర్హత ఒక్క వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకే ఉందన్నారు. టీఆర్ఎస్‌లో తెలంగాణ తొలగించి బీఆర్ఎస్ పెట్టి తెలం గాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. షర్మిల ఒక మహిళా అయి ఉండి కూడా ఎవరికీ బెదరకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మొక్కవోని దీక్షతో 3500 కిలో మీటర్ల పాదయాత్ర చేసిందని గుర్తు చేశారు. కేసీఆర్ అవినీతి, నేతల అక్రమాలను నిలదీసింది, ప్రశ్నించింది షర్మిల ఒక్కతే అని స్పష్టం చేశారు. సమయాన్ని బట్టి అందరికీ అవకాశాలు, పదవులు వస్తాయన్నారు. పార్టీ బలోపేతానికి, నిర్మా ణానికి కృషి చేస్తూ షర్మిలకు అండగా ఉంటూ ముందుకు సాగాలాని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్య క్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్‌రెడ్డి, నీలం రమేష్, జిల్లా అధ్యక్షులు, కోఆర్డినేటర్లు బీరెల్లి శ్రీనివాసులు, రవి ప్రకాశ్, కృష్ణ, నర్సింహులు, అర్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఉమ్మడి జిల్లా కార్యకర్తలు, ముఖ్య నాయకులు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వంగూరు, జనవరి 18 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. కల్వకుర్తి మండలం కురిమిద్ద తండాకు చెందిన మూడవత్ రజిత మూత్రపిండాల వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. రజిత కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రూ. 5 వేలు ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కురిమిద్ద తండా వాసులు తారాసింగ్, రవిందర్‌నాయక్, వెంకటయ్య, హనుమంతునాయక్, దేవ్యా, హాలియా, గోపి, దేవేందర్, గోపాల్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, ఆవ గణేష్, హసన్ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

**కొత్తకోట, జనవరి 18 ప్రభాతవార్త:** పట్టణంలోని చావిడి వద్ద తెలంగాణ ప్రభు త్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభిస్తున్న మండల ప్రధాన కార్యద్శి అమ్మపల్లి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే




**కెటిదొడ్డి, జనవరి 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలం గాణ రాష్ట్ర ప్రజల కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పురస్కరించుకుని కెటిదొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామపంచాయతీలోని యుపిఎస్ పాఠశాల ఆవరణలో గురువారం ఉదయం 9 గం.లకు నిర్వహించనున్న రెండవ విడత కంటి వెలుగు కార్య క్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ప్రభత్వ అధికారులు, వివిధ స్థాయి ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, అంగన్‌వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు, తెరాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి



**పెబ్బేరు, జనవరి 18 ప్రభాతవార్త:** మరణంలేని జననం ఎన్.టీ.ఆర్ అని జాతి ఆత్మగౌరవం తెలుగు వాడి కీర్తిని నలుదిశలా చాటి చెప్పిన యుగపురుషుడు పేద, బడుగు, బలహీన వర్గాల ఇలవేల్పు మనం దరికి ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వేస్తూ రామన్ గౌడ్ అన్నారు. బుధవారం ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా పెబ్బేరు మండల కేంద్రాల్లో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్‌గౌడ్ అన్నారు. ఎన్‌టీఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షుడు గౌల్డ్ బాలస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, ఆంజనేయులు, కురుమన్న, యాదగిరి గౌడ్, ఎల్లగౌడ్, అచల్ తదితరులు పాల్గొన్నారు.